విలేకరులు కావలెను

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 101 | శనివారం 08. 8. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## విద్య వ్యాపారంగా మారింది



- నిరుద్యోగం, విద్య, ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఉద్యమం : అభిజీత్ దీప్కే
- ప్రెజర్ గ్రూపుగానే కొనసాగుతాం.. ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన లేదు
- 'క్యా బోల్తీ పబ్లిక్' పేరుతో దేశవ్యాప్త ప్రచారానికి శ్రీకారం

## అగ్ని-4 క్షిపణి పరీక్ష సక్సెస్



- ఒడిశాలోని చాందీపూర్ నుంచి ప్రయోగం విజయవంతం
- 4,000 కి.మీ. దూరంలోని లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం

## తెహల్కా మాజీ ఎడిటర్‌కు 10 ఏళ్ల జైలు



- లైంగిక దాడి కేసులో హైకోర్టు సంచలన తీర్పు

## 'తెలంగాణ నీటి హక్కులను కాపాడండి'

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖ
- తెలంగాణకు చట్టబద్ధంగా లభించిన నీటి హక్కులను పరిరక్షించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలి
- రెండు రాష్ట్రాల మధ్య వివాదం కాదని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయ ప్రక్రియ విశ్వసనీయత,
- ఈ ప్రాజెక్టులన్నీ నిర్దేశిత చట్టబద్ధ ప్రక్రియ పూర్తి చేసుకుని కేంద్ర అనుమతులు పొందాయి
- రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అంతర్ పరివాహక ప్రాంతాలకు నీటి మళ్లింపు



హైదరాబాద్ తెలంగాణ వాణి)
మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్ 85 ప్రకారం తెలంగాణకు చట్టబద్ధంగా లభించిన నీటి హక్కులను పరిరక్షించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. జీఆర్ఎంబీ (గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) నిర్వహించనున్న 18వ సమావేశ అజెండాలోని 18.3.1, 18.3.6, 18.3.11 అంశాలను వెంటనే ఉపసంహరించాలంటూ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఆమోదించిన తెలం గాణ ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల అనుమతులను తిరిగి సమీక్షించే ప్రయత్నమే ఈ అజెండా అంశాల ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం రెండు రాష్ట్రాల మధ్య వివాదం కాదని, కేంద్ర ప్రభుత్వ నిర్ణయ ప్రక్రియ విశ్వసనీయత, చట్టబద్ధతకు సంబంధించిన అంశమని హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన ఆయా సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ), కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అన్ని సాంకేతిక, జలవిజ్ఞాన, ఇంజినీరింగ్, పర్యావరణ, చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే అనుమతులు మంజూరు చేశాయని గుర్తు చేశారు.



# నీటి లభ్యత లేకుంటే వరి సాగు వద్దు..

## నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో అధిక నీరు అవసరమున్న పంటలను సాగు చేయద్దు
- లెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు
- ఆగస్టు తొలి వారంలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం
- ఆ వర్షాలను ఆధారంగా చేసుకుని రైతులు వరి సాగుకు వెళ్లడం సముచితం కాదు
- ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం
- ప్రతి కమాండ్ ఏరియాలో ఎంత మేరకు సాగునీరు అందించగలమో,
- ఎక్కడ పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, నీటిపారుదల ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు రైతులకు అధికారికంగా తెలియజేయాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాజెక్టుల కింద రైతులు వరి వంటి అధిక నీరు అవసరమున్న పంటలను సాగు చేయవద్దని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆగస్టు తొలి వారంలో కురిసిన వర్షాలతో కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఆ వర్షాలను ఆధారంగా చేసుకుని రైతులు వరి సాగుకు వెళ్లడం సముచితం కాదన్నారు. ఒకసారి తడిపే అవకాశం లభించినా, రెండోసారి నీరు అందించే పరిస్థితి అనిశ్చితంగా మారే అవకాశం ఉన్నదన్నారు. ఇప్పుడు ప్రోత్సహించి పంట వేయించి రెండు మూడు నెలల తర్వాత ఇబ్బందులకు గురిచేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రతి కమాండ్ ఏరియాలో ఎంత మేరకు సాగునీరు అందించగలమో, ఎక్కడ పరిమితులు ఉన్నాయో కలెక్టర్లు, నీటిపారుదల ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు రైతులకు అధికారికంగా తెలియజేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లా నీటిపారుదల సలహా మండళ్లను తక్షణమే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన జలాశయాల ప్రస్తుత పరిస్థితిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు ఇంకా ఆశించిన స్థాయికి చేరుకోలేదని.. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అన్నారు.వచ్చే వేసవిలో రాష్ట్రంలో ఎలాంటి తాగునీటి సంక్షోభం తలెత్తకుండా ఇప్పటి నుంచే అవసరమైన నీటి నిల్వలను పరిరక్షించాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. స్థానిక లేదా రాజకీయ ఒత్తిళ్లకులోనై విచక్ష ణారహితంగా నీటిని విడుదల చేయరాదని హెచ్చరించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఎన్సీ, నీటిపారుదల శాఖ ఈఎ న్సీతో సమన్వయం చేసుకుని భవిష్యత్తు తాగునీటి అవసరాలకు తగినట్లు నటిని నిల్వ ఉంచాలని ఆదేశించారు.

## కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు

ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ

1.05 కోట్ల ల్యామినేటెడ్ కార్డులు అర్హులకు

సంగారెడ్డిలో సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం



తెలంగాణలో కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను విస్తరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

## ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల వివరాలు డిస్‌ప్లే చేయాలి: విద్యాశాఖ కీలక ఆదేశాలు



హైదరాబాద్: విద్యార్థుల పాఠశాల ఫీజుల వివరాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను డిస్‌ప్లే చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. పాఠశాల నోటీసు బోర్డు, వెబ్‌సైట్‌తో పాటు పాఠశాల విద్యాశాఖ పోర్టల్‌లోనూ పొందుపరచాలని స్పష్టం చేసింది. నిబంధనలు పాటించని పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని.. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజుల స్ట్రక్చర్ ప్రదర్శించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.



## ప్రాధాన్యత తగ్గించడం సరికాదు'

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ
- తెలంగాణ సంస్కృతి, అస్తిత్వానికి వెన్నెముకగా నిలిచిన చేనేత కార్మికులు
- కాంగ్రెస్ పాలనలో పరిస్థితి తీవ్రంగా దిగజారిందని ఆందోళన
- కేసీఆర్ నాయకత్వంలో అమలైన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత'
- ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదు
- అన్ని పథకాలను పునరుద్ధరించి నేతన్నలకు భరోసా కల్పించాలి
- చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధానాలు అమలు చేయాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేత రంగానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు
- ఒక్కో కార్మికుడికి ప్రీమియం ప్రభుత్వమే భరించింది

# ఆందోళన వద్దు.. మీకు నేనున్నా

- ఎన్డీఏలో ఇటీవల చేరిన ఎంపీలకు ప్రధాని మోదీకు సూచనలు
- పార్లమెంట్ సమావేశాలకు ముందు అల్పాహారం
- సందర్భంగా 45 మంది ఎంపీలతో దాదాపు గంట పాటు సమావేశం
- 'కొత్త పార్టీ అని ఆందోళన చెందొద్దు. మీకు నేనున్నాను.
- ఎన్డీఏ కుటుంబంలో ప్రతి వ్యక్తికి గౌరవం, రాజకీయాల్లో అవకాశం ఇస్తాం
- ఎంపీలు తమ రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలి
- తద్వారా దేశం కూడా అభివృద్ధి చెందుతుంది
- ఏ అభివృద్ధి పని కోసమైనా నేరుగా పీఎంఓను సంప్రదించవచ్చు
- ప్రజలు, యువతకు నిరంతరం అందుబాటులో ఉంటూ..
- ఎంపీలు అందరినీ వ్యక్తిగతంగా పలకరించిన ప్రధాని..



# జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో భాజపా ఒంటరిగా పోటీ

- బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్‌రావు
- రాష్ట్రంలో పార్టీ నేతల మధ్య విభేదాలు లేవు
- ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో భేటీ
- జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం.
- కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు.
- భాజపాలో కొత్త, పాత నేతలు అనే తేడా లేదు.
- తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది

ఢిల్లీ: జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఎవరితోనూ పొత్తులు ఉండవని తెలంగాణ చీఫ్ రామచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో పార్టీ నేతల మధ్య విభేదాలు లేవని.. భేదాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయన్నారు. ఢిల్లీలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో భేటీ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "తెలంగాణలో భాజపా ఎవరితోనూ పొత్తులు పెట్టుకోదు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం. కీలక నేతలు మా పార్టీలో చేరేందుకు సమయం కోసం వేచి చూస్తున్నారు. భాజపాలో కొత్త, పాత నేతలు అనే తేడా లేదు. తెలంగాణ ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయింది. అందరూ కలిసి పోరాటం చేయాలని నితిన్ నబీన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి రోడ్ మ్యాప్ తయారు చేయాలని ఆదేశించారు. పార్టీని బలోపేతం చేస్తున్నాం.



## ఆ పిటిషన్లలో శిక్ష విధిస్తే ఐఏఎస్ సందీప్ కుమార్ జీవితకాలం జైల్లోనే..

- జులై 10న విచారణకు హాజరుకాకపోవడంతో సందీప్ కుమార్ సుల్తానియాపై హైకోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ
- ఆయనే హాజరవుతానని హామీ ఇస్తే రూ.5వేల వ్యక్తిగత పూచీకత్తు తీసుకోవాలి
- సందీప్ కుమార్ శుక్రవారం హైకోర్టు ఎదుట విచారణకు హాజరు
- అధికారులను హైకోర్టుకు పిలిపించడం మాకూ బాధగానే ఉంది.
- సందీప్ కుమార్‌పై ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎన్నో కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు ఉన్నాయి.
- ఆ పిటిషన్లలో శిక్ష విధిస్తే జీవితకాలం ఆయన జైల్లోనే ఉండాల్సి వస్తుంది.
- ప్రభుత్వ తప్పుల వల్ల అధికారులు కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఎదుర్కోవాల్సి వస్తోంది.
- రైతు బంధు పథకం ఎంతో మంచి పథకమే అయినప్పటికీ అందులో కోటీశ్వరులు కూడా లబ్ధిపొందుతున్నారు.
- ఎంతో మంది అనర్హులు ఉచిత పథకాలు పొందుతున్నారు. అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందాలి'

## శ్రీ బీరప్ప దేవాలయ అభివృద్ధి పనులకు టెండర్ ఆమోద పత్రం అందజేత



**నిర్మల్-నర్సాపూర్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిర్మల్ జిల్లా నర్సాపూర్(జి) మండలం గొల్లమడ గ్రామంలోని శ్రీ బీరప్ప దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ ఆమోద ప్రతిని ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి కురుమ కుల సంఘ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా టెండర్ ప్రక్రియ పూర్తైన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కురుమ కుల సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జైల్ భరోను విజయవంతం చేయాలి: సీఐటీయూ



**అశ్వారావుపేట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్‌లకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షించాలని, మున్సిపల్ కార్మికులకు రూ.42 వేల కనీస వేతనం అమలు చేయడంతో పాటు గ్రాట్యుటీ, పదవీ విరమణ ప్రయోజనాలను చట్టబద్ధంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేసుపాక నరసింహారావు, నందు దుర్గమ్మ, బద్దే లక్ష్మి, తిరుపతమ్మ, అలివేలు, దీనమ్మ కుమారి రమాదేవి, అమూల్య రాధాకృష్ణ, రమేష్ రామకృష్ణ, కృష్ణవేణి, పద్మ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక సందర్శన..




**ఖమ్మం,తల్లాడ, ఆగస్టు:07 (తెలంగాణ వాణి):-**
మండల ప్రజా పరిషత్ కార్యాలయం,తల్లాడ నందు ఈరోజు పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ,ప్రతి గ్రామ పంచాయతీలో ఈ నెల 12వ తేదీ లోపు కనీసం 20 పంట కుంటలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా 14వ తేదీ లోపు అన్ని గ్రామ పంచాయతీలు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏనుకూరు భాగ్యశ్రీ, ఏపీడీ చలపతి,కల్లూరు డి.ఎల్.పి.ఓ విజయ లక్ష్మీ,అదనపు పీడీ శిరీష,ఎంపీవో తల్లాడ హరికృష్ణ ఒ ఏన్కూర్ నారాయణ,ఎస్‌బీఎం డీపీఎం అనూప్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు తల్లాడ మండల పంచాయతీ కార్యదర్శులు,పాల్గొన్నారు...

## మద్యం మత్తులో మనస్తాపం.. వ్యక్తి ఆత్మహత్య

**టేకులపల్లి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండలం దంతాల తండాలో మద్యం మత్తులో కుటుంబ కలహాల అనంతరం ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. భూక్యా కిషన్ (40) మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యను డబ్బులు అడగగా, ఆమె వద్ద డబ్బులు లేవని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం మనస్తాపానికి గురైన కిషన్ ఇంటి వరండాలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు భూక్యా చందు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## అవినీతిపరులను వదిలిపెట్టను..



అవినీతి అధికారులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ..చండూర్ మండలంలో ఎవరెవరు ఎంత పనిచేస్తున్నారో, ఎన్ని డబ్బులు తీసుకుంటున్నారో అన్ని వివరాల లిస్ట్ తీసుకువస్తానని అన్నారు. అందరినీ చూస్తానని, ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులు, లంచాలు తీసుకుంటున్న వారి పూర్తి వివరాలు తన వద్ద ఉన్నాయని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. తనకు పదిసార్లు ఎమ్మెల్యే అవ్వాలని లేదని, రెండు సార్లు అవకాశం వచ్చినా అది చాలని అన్నారు. ఒకప్పుడు ఎనిమిదిసార్లు ఎమ్మెల్యే, పదిసార్లు ఎమ్మెల్యే అనేవారని కానీ తనకు అంత ఓపిక లేదని చెప్పారు. ఉన్నన్ని రోజులు నిజాయితీగానే పనిచేస్తానని తెలిపారు. అధికారులతో కూడా నిజాయితీగానే పనిచేయిస్తానని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో రెవెన్యూ సహా పలు శాఖల అధికారుల్లో చర్చ, ఆందోళన మొదలైంది.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి : రాష్ట్ర మంత్రులు

**కరీంనగర్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాష్ట్రంలో రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు అధిక నీటి అవసరమున్న వరి సాగును విస్తరించకుండా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మళ్లేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, యువజన సేవల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయం, వనమహోత్సవం, మండల ప్రజావాణి, స్మార్ట్ రేషన్ కార్డులు, చేయూత పెన్షన్లు, పాఠశాల యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని 1.05 కోట్ల కుటుంబాలకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు కంది, పెసర, మినుములు తదితర




ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉంచి, పంటల వైవిధ్యీకరణపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఫామ్‌పాండ్లు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం : మంత్రి పొన్నం ప్రభాకర్

- రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి.
- విస్తృతంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలి.
- జలసిరి ని రైతులు వినియోగించుకోవాలి.
- పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి
- సైదాపూర్ చిగురు మామిడి మండలాల్లో

**రూ.2 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం**



**కరీంనగర్:ఆగస్టు 07 (తెలంగాణ వాణి)**
హుస్నా బాద్ నియోజకవర్గాన్ని వ్యవసాయం,గ్రామీణ మౌలిక వసతులు,మహిళా సాధికారత,పశుసంవర్ధక రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సైదాపూర్,చిగురుమామిడి మండలాల్లో శుక్రవారం రూ.2 కోట్లకు పైగా వ్యయం తో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో పాటు ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.
సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లిలో రూ.1.56 కోట్లతో వ్యవసా య మార్కెట్ కమిటీ పరిపాలన భవనం,ఓపెన్ కవర్ షెడ్,ఆర్చి,బోర్‌వెల్, లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం వెంకపల్లి, సైదాపూర్ మార్కెట్ యార్డులో రూ.30 లక్షలతో 100 మెట్రిక్ టన్నుల గోదాం,నూతన మార్కెట్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వన మహోత్స వంలో భాగంగా మంత్రి మొక్కలు నాటారు. చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లిలో రూ.30 లక్షలతో వెటర్నరీ సబ్ సెంటర్,రూ.16 లక్షలతో వివో మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో రూ.20 లక్షలతో ప్రాథమిక పశువైద్య కేంద్రా నికి అదనపు గదులు, మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు.
ఆయాచోట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సైదాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉందని, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ఆధునికీ కరణ చేపడుతున్నామని చెప్పారు. ఐదు ఎకరాల స్థలం అందుబాటులో ఉంటే ఏ గ్రామంలోనైనా సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేసి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మళ్లాలని సూచించిన మంత్రి,సమీపంలోనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉన్నందున ఆయిల్ పామ్ సాగును పెద్ద ఎత్తున చేప ట్టాలని పిలుపునిచ్చారు. చిగురుమామిడి,సైదాపూర్ మండలాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు ప్రత్యేక అధికా రిని నియమించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆరుతడి పంటలను కూడా విస్తృతంగా సాగు చేయా లని సూచించారు.



వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు,వ్యవసాయ భూముల్లో ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకోవాలని, జలసిరి కార్యక్రమాన్ని రైతులు పూర్తిగా వినియో గించుకోవాలని మంత్రి కోరారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, వడ్డీలేని రుణాలు,ఇంది రమ్మ క్యాంటీన్లు,సోలార్ యూనిట్లు,బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అనేక ఉపాధి అవకాశాలను మహిళా సంఘాలకు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణా నికి చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు.
హుస్నాబాద్ నియోజక వర్గంలో గ్రామాల మధ్య రహదారి అనుసంధానం, 29 వంతెనల నిర్మాణానికి రూ.33 కోట్లు మంజూర య్యాయని తెలిపారు. ఇందుర్తి--ములకనూరు వంతెనలు త్వరలో పూర్త వుతాయని,కరీంనగర్ ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతమవుతున్నాయని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా కొనసాగుతోందని, త్వరలో సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవస రాలకే ప్రాధాన్యం ఇస్తూ హుస్నాబాద్ నియోజకవ ర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,సైదాపూ ర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్,హుస్నాబా ద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఆర్డీవోలు షర్మిల,జల కుమారి జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ప్రజాప్రతిని ధులు,సర్పంచ్‌లు,రైతులు, మహిళా సంఘాల ప్రతిని ధులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాలకు విమలక్క సేవలు స్ఫూర్తిదాయకం

- కరీంనగర్ లో ఘనంగా విమలక్క జన్మదిన వేడుకలు
- అనాథ వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి అన్నప్రసాద వితరణ

**కరీంనగర్:ఆగస్టు 07 (తెలంగాణ వాణి)**
అరుణో దయ సాంస్కృతిక సమా ఖ్య ఉమ్మడి రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు,తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టఫ్) చైర్‌పర్సన్,తెలంగాణ ఉద్యమ గాయని,తెలంగా ణ గాన కోకిల,బహుజన బతుకమ్మ కామ్రేడ్ విమల క్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తెలంగా ణ యునైటెడ్ ఫ్రంట్ కరీంన గర్ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించా రు.కరీంనగర్ నగరంలోని వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవా రం టఫ్ కరీంనగర్ జిల్లా పూర్వ అధ్యక్ష,కార్యదర్శు లు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా టఫ్ జిల్లా పూర్వ అధ్యక్ష,కార్యదర్శు లు బొల్లం లింగమూర్తి, బిజిగిరి నవీన్ కుమార్ మాట్లాడుతూ విమలక్కతెలంగాణ ఉద్యమ సమ యంలో తన ఆట,పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతూ,ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించ డంలో విమలక్క కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆమె క్రియాశీ లకంగా పనిచేశారని పేర్కొ న్నారు. తెలంగాణ యునైటె డ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కులాలు,మతాలు, వర్గాలను కలుపుకొని ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించా ల్సిన అవసరం ఉందని విమలక్కనిరంతరం ప్రజల కు పిలుపునిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా బడుగు, బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని,ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికీ విమలక్క నిరంత రం ప్రజల్లో ఉంటూ పోరా టాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యల ను ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లడమే లక్ష్యంగా విమలక్క చేస్తున్న పోరాటాలు అభినందనీయమని,ఆమె చేపడుతున్న ప్రజా ఉద్య మాల్లో తాము భాగస్వాము లు కావడం అదృష్టంగా భావిస్తున్నామని టఫ్ నాయకులు పేర్కొన్నారు. విమలక్క ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకో వాలని,సంపూర్ణ ఆరోగ్యం తో మరింతకాలం ప్రజలకు అందుబాటులో ఉండి బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటాలు కొనసాగించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో టఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లె నారాయణ గౌడ్,సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న,ఉద్యమకాల ఫోరం కరీంనగర్ అధ్యక్షుడు గౌడిశాల రమేష్ గౌడ్,కుల సంఘాల జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు లింగంపల్లి సత్యనారాయణ,రజక సంఘం అధ్యక్షుడు పూసాల సంపత్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు7**
ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో టేకులపల్లి మండలం గోల్యా తండ గ్రామపంచాయతీకి చెందిన మూడ్ లాల్‌సింగ్ తండ్రి అమృకు రూ.17 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ బాధిత కుటుంబానికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో మరింత మంది అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడ ప్రసాద్, భూక్య సురేష్, మూడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలి: కలెక్టర్ దివాకర టీఎస్



**ఖమ్మం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనమహోత్సవం, చేయూత పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, పాఠశాల యూనిఫాంల కుట్టు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాల సంరక్షణ, నీటి పొదుపు చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు నీటి వినియోగంపై అవగాహన కల్పించాలని, రైతులకు ప్రత్యామ్నాయ సాగు విధానాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డిఆర్డీఏ శ్రీరాం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మనోహర్, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు...

## కరీంనగర్ బిడ్డ పెట్టేం నవీన్‌కు కీలకమైన తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ బాధ్యతలు

**కరీంనగర్, 07 (తెలంగాణ వాణి)**



కరీంనగర్ పట్టణానికి చెందిన పెట్టేం నవీన్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణుగోపాల్ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రాష్ట్ర సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పనిచేసిన పెట్టేం నవీన్, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో సోషల్ మీడియా వేదికగా ప్రతి జిల్లా లో నిత్యం సంబ ంధిత జిల్లా కార్యకర్తలతో సమావేశంలు నిర్వహిస్తూ కష్టపడి పనిచేశారు. ఈ సందర్భంగా పెట్టేం నవీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యేలకు తెలిపారు.

## బాలికల ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

### దాత బెజుగం రాధికా రాజేశ్వర్ దంపతులకు సన్మానం



**రాజాపేట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి విలేఖరి)**
రాజాపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు శుక్రవారం సౌండ్ స్పీకర్ రాజపేటకు చెందిన బెజగం రాధిక రాజేశ్వర్ దంపతులు బహుకరించారు. పాఠశాల 1992-93 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థి మాజీ ఉపసర్పంచి, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజేశ్వర్ ఉదారతను చాటుతూ సౌండ్ సిస్టం అందజేయడం పట్ల ఎంఈఓ చందా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమం లో బెజుగం వినయ్, చింతం రాజేశ్వర్ గ్సర్పంచ్ కోయ మధు, ఉపసర్పంచ్ నమిలె కేదారి గౌడ్ , మండల విద్యాశాఖాధికారి చందా రమేష్, మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, అడేపు శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎలక్యూషన్ పోటీల్లో ఎలబాక విద్యార్థికి ద్వితీయ బహుమతి



**వీణవంక, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి ఎలక్యూషన్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎలబాకకు చెందిన విద్యార్థి పులిపాక జోసెఫ్ ద్వితీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పావని విద్యార్థిని అభినందిస్తూ, చదువుతో పాటు సాహిత్య, సాంస్కృతిక పోటీల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. జోసెఫ్ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎం. సతీష్, కడవెరుగు సత్యం, మహేందర్, బల్బీర్ సింగ్, స్వరూప, రాణి విద్యార్థిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జోసెఫ్‌ను శుభాకాంక్షలతో సత్కరించారు

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి: నల్ల రిబ్బన్లతో నిరసన




**జమ్మికుంట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, ఆరు డీఏల విడుదలతో పాటు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో జమ్మికుంట మండల ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి, టీపిటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి అవినాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆగస్టు 12, 13 తేదీల్లో మండల కేంద్రాల్లో, 19న జిల్లా కేంద్రంలో, 29న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నాలు నిర్వహిస్తామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బడుగు కుటుంబానికి అండగా బీఎస్పీ నాయకుడు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆర్థిక, కుటుంబ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారని బీఎస్పీ హుజూరాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి అంబాల ప్రభాకర్‌ను పలువురు అభినందించారు.మెదడు సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న సుమలతకు దాతల సహకారంతో ఆర్థిక సాయం అందించడంతో పాటు, ఆమె ఇద్దరు పిల్లలకు గత ఐదేళ్లుగా జమ్మికుంట సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఉచిత విద్య, బస్సు సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బాలికల భద్రత కోసం వారిని గురుకుల పాఠశాలలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అంబాల ప్రభాకర్ వెల్లడించారు. ఈ కుటుంబానికి ఆర్థిక సహాయం, పిల్లల విద్య, పోషణ కోసం దాతల సహకారం ఇంకా అవసరమని పేర్కొంటూ, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి తల్లి--బిడ్డలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలి: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మారం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**
భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రాన్ని భారతీయ కరెన్సీ నోట్లపై ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్రానికి అధికారిక విజ్ఞప్తి చేసేలా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం జంతర్‌మంతర్‌లో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి (జాఫ్సాసా) ఆధ్వర్యంలో



జరుగుతున్న ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాకుండా గొప్ప ఆర్థికవేత్త కూడా అని పేర్కొంటూ, ఆయన ఆర్థిక ఆలోచనలు భారత ద్రవ్య విధానంపై విశేష ప్రభావం చూపాయని అన్నారు.దేశ కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించడం ద్వారా రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం పట్ల భారతదేశ నిబద్ధత ప్రపంచానికి చాటిచెప్పినట్లవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం, సి ఏ పి ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరుశురాం, జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి,ఏపీ రాష్ట్ర అధ్యక్షులు కంఠ వేణు, నాయకులు తాడెం అనిల్ బండి నరసింహ తో పాటు 50మంది కోలాట మహిళలు, పాల్గొన్నారు.

## పరిష్కరించి, క్లుప్తంగా వార్తను సిద్ధం చేశాను.

**ఆగస్టు 10 జైల్ భరోను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల పిలుపు**

**కొమురవెల్లి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించే 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కొమురవెల్లి, అయినాపూర్ గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుద్ధిపడిగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక చట్టాల బలహీనీకరణ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో నిర్లక్ష్యం వంటి ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని, రైతులు సాగు ఖర్చులు, అప్పుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీ



పథకానికి తగిన నిధులు కేటాయించి, పనిదినాలను 200 రోజులకు పెంచాలని, రోజుకు రూ.600 కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేలు ఇస్తారీ, బక్కిలి బాలకిషన్, ఆరుట్ల రవీందర్, గాంధారి శ్రావణ్ చారి, తాడూరి భరత్ కుమార్, కానుగుల రాజు, గ్రామపంచాయతీ కార్మికులు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## కూచనపల్లి--మాలపల్లి వంతెనకు రూ.3 కోట్లు మంజూరు



**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం కూచనపల్లి--మాలపల్లి గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసి పరిపాలన అనుమతులు ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మడప పద్మ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల సమస్యకు మంత్రి చొరవతో శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. వంతెన నిర్మాణంతో రెండు గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడి రైతులు, విద్యార్థులు, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంటూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నె రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మనిషికి నాగరికతను అద్దింది చేనేత కార్మికులు..

**రాయికల్: ఆగస్టు 07(తెలంగాణ వాణి):**
భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచింది "చేనేత" కళ అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చెమట చుక్కల్ని చీరలుగా మలచి.. మనిషికి నాగరికతను అద్దింది నేత కార్మికులని పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ప్రాచీన కాలం నుంచే మన దేశంలో మగ్గాల ద్వారా చేనేత ఉత్పత్తి జరిగిందని మొదట్లో ఈ విధానంతో వస్త్ర ఉత్పత్తికి చాలా సమయం పట్టేదన్నారు. ఇంగ్లాండ్ కు చెందిన జాన్ కే 1733 లో ఫ్లై షటిల్ ను కనిపెట్టాక మగ్గం ద్వారా వస్త్రాల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరిగింది అన్నారు.1801 లో జోసెఫ్ ఎం జాకార్డ్ పెద్ద డిజైన్లు రూపొందించే పరికరాన్ని తయారు చేయగా ప్రస్తుతం చేనేత రంగంలో ఉపయోగిస్తున్నారని ఆ పరికరాన్ని జాకార్డ్ గా పిలువ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ పద్మశాలి



సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి ఆడెపు నర్సయ్య,పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,సంయుక్త కార్యదర్శి గంట్యాల ప్రవీణ్,మాజీ అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం,మున్సిపల్ కౌన్సిలర్లు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం: కౌన్సిలర్ గాదెపాక రవీందర్

**హుస్నాబాద్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
హుస్నాబాద్ మున్సిపాలిటీ 17వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ గాదెపాక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, అంగన్‌వాడీ సూపర్వైజర్ కె. కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించి దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ, తల్లిపాలే శిశువుకు తొలి ఆహారం, తొలి రక్షణ కవచమని అన్నారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ కె. కవిత మాట్లాడుతూ, శిశువుకు మొదటి



ఆరు నెలల వరకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి ఆలయ 5వ వార్షిక మహోత్సవం

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో శ్రీ పోచమ్మ దేవి అమ్మవారి ఆలయ 5వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్రంలో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్, కనకమామిడి నరేందర్ గౌడ్, ధాత్రినాథ్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, నిమ్మల రామకృష్ణ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్



గుప్తా, పాండు ముదిరాజ్, దేవ, హేమంత్ గౌడ్, బస్తీ అధ్యక్షులు కేశవ్, వంశీ, రత్నాచారి, అంబేద్కర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు శోభన్, గోపాల్, యాదగిరి, సీతారాం, రాజు, నరేందర్, మహేష్ కుమార్,వినోద్ కుమార్, సాయినాథ్, జ్ఞానేశ్వర్, ఎర్ర మహేష్, బాబీ, సురేష్, శ్రవణ్, మాణిక్ రావు స్థానిక ప్రజలు ,భక్త మహాశయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

**హుస్నాబాద్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు హుస్నాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి. వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వెంటనే పీఆర్సీ ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని, 317 జీవో బాధితుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. వీరారెడ్డి, రాజేందర్, మార్కండేయ, రాజమల్లు, శ్రీధర్, కె. రజిత, సుభాష్, రమేష్, వెంకటమల్లు, నర్సింహులు, శ్రీనివాస్, రాజమౌళి, బాలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నవ భారత్ విద్యార్థుల క్షేత్ర పర్యటనలో భాగంగా నాట్లు వేసిన విద్యార్థులు.



**హుస్నాబాద్ ఆగస్టు 7 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక నవభారత్ విద్యార్థులు క్షేత్ర పర్యటన పాఠశాల కరస్పాండెంట్ గంగరవేణి రవీందర్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి పోతారం (ఎస్) లోని వ్యవసాయం చేసే చోటికి వెళ్లారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు పొలం గురించి అందులో నారు ఎలా తీయాలి, ఎలా నాటువేయాలి, వరి పొలం ఎలా దున్నాలి, ఎలా నీరు కట్టాలి, ఎన్ని రోజులకు పంట మన చేతికి వస్తుంది అనే దానిపై చక్కని అవగాహన కల్పించారు. విద్యార్థులు కొందరు నారు తీయడం, నారు పంచడం, నాటు వేయడం జరిగింది. పిల్లలు చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు.వ్యవసాయదారుడు వాననక, ఎండనక, చలి అనక నిరంతరం శ్రమించి ప్రజలందరికీ ఆహారాన్ని అందిస్తున్నారు. పంటలు పండించే అన్నదాతలకు విద్యార్థులు అందరూ జేజేలు పలికారు. జై జవాన్ జై కిసాన్ అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు.

## ఇబ్రహీంపట్నం మండలంలోని ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ.



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 7 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, ఈ-పోస్ స్టాక్ వివరాలు,స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్సులు మరియు ఎంఆర్పీ ప్రకారం ఎరువుల విక్రయాలను పరిశీలించారు.భౌతిక నిల్వలు ఈ-పోస్‌లో నమోదైన స్టాక్ వివరాలను సరిపోల్చి పరిశీలించారు.రైతులకు నాణ్యమైన ఎరువులను మాత్రమే నిర్ణీత ధరలకు విక్రయించాలని,అలాగే ఎరువులను అధిక ధరలకు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా ఇతర అవకతవకలకు పాల్పడితే ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (ఎఫ్ సి ఓ) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సికింద్రాబాద్ బోనాల చెక్కుల పంపిణీలో రసాభాస

సికింద్రాబాద్ బోనాల చెక్కుల పంపిణీలో రసాభాస జరిగింది. బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ గొడవ రేగింది. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ రాకుండానే చెక్కులను పంచడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే లేకుండా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చెక్కులు పంపిణీ చేయడం ఏంటని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఓడిపోయిన వాళ్లు స్టేజిపై ఎలా ఉంటారని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఒకరినొకరు ఒకరినొకరు నెట్టుకున్నారు.

## ఖరీఫ్ సాగుకు పోచారం ప్రాజెక్టు నుంచి నీటి విడుదల



**నాగిరెడ్డిపేట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి ఖరీఫ్ పంట సాగు కోసం శుక్రవారం జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ఈ యశస్వి నీటిని విడుదల చేశారు. సుమారు 150 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువ ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. పోచారం ప్రాజెక్టు కింద 10 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉండటంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా విడతల వారీగా నీటిని అందిస్తామని చెప్పారు. అలాగే ప్రాజెక్టు మరమ్మతులు, రిటైనింగ్ వాల్ నిర్మాణం, ప్రధాన కాలువ పునరుద్ధరణ పనులకు త్వరలో టెండర్లు పిలుస్తామని ఎస్ఈ యశస్వి వెల్లడించారు. ఈ నీటి విడుదల కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మురళి మోహన్ గౌడ్ , పోచారం గ్రామ సర్పంచ్ సంజీవరావు ,కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి , కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు శ్రీనివాస్ రెడ్డి, దివిటి కిష్టయ్య , అధికారులు ఇరిగేషన్ ఈఈ , డిఈ కృష్ణయ్య ఏఈ అక్షయ్ కుమార్ , ఆయకట్టు రైతులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## జోయాలుక్కాస్ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ప్రారంభం



**కరీంనగర్, ఆగస్ట్ 7(తెలంగాణవాణి)**
కరీంనగర్‌లోని జోయాలుక్కాస్ షోరూంలో ఆగస్టు 7 నుంచి 23, 2026 వరకు 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో' నిర్వహించనున్నారు. పెళ్లిళ్లు, పండుగలు, రోజువారీ వినియోగానికి అనువైన అత్యాధునిక, ఆకర్షణీయమైన వజ్రాభరణాల ప్రత్యేక కలెక్షన్‌ను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ప్రదర్శన సందర్భంగా రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఉచిత బంగారు నాణెం అందజేయనున్నట్లు జోయాలుక్కాస్ ప్రకటించింది. వజ్రాభరణాల సరికొత్త డిజైన్లను ఒకే వేదికపై చూసే అరుదైన అవకాశమిదని సంస్థ తెలిపింది.

## ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమం



**డిండి ఆగస్టు 7 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమంలో పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు లింగిరి సత్యనారాయణ అచ్చమ్మ దంపతులను అధికారులు ఉపాధ్యాయులు నాయకులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 29 ఏళ్ల పాటు ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దాడని కొనియాడారు.

## పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**నాగిరెడ్డిపేట మండలం ఆగస్టు 7:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జాన్కంపల్లి గ్రామంలో శుక్రవారం రోజున ఆషాడ మాసం పురస్కరించుకొని తెలంగాణలో ఊరురా నిర్వహించుకుని బోనాల పండుగను ఉద్దేశించి ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా విద్యార్థులచే బోనాల పండుగను నిర్వహించారు . విద్యార్థులకు తెలంగాణ పండుగలు పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాల సిబ్బంది బోనాల పండుగను నిర్వహించి పాఠశాలలోని చదువుల తల్లి సరస్వతి మాతకు బోనాలను సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనసూయ మాట్లాడుతూ.... పిల్లలకు పండగల పట్ల సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తూ , ప్రతి సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలను పాఠశాల లోని విద్యార్థులను మమేకం చేసి పండుగల పట్ల ఆహ్వాన కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు . సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాల్గొని పండుగలు యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవాలని ఉద్దేశంతో ఈ బోనాల ఉత్సవాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నెల వారీగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాం సీల్లు, సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, ఈవీఎంల భద్రతలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రతి నెల రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ హర్ దీప్ సింగ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం



**జమ్మికుంట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ చెప్పినట్లుగా, గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించి ఆదర్శ గ్రామాలుగా రూపుదిద్దుకోవాలంటే ప్రతి గ్రామస్థుడి భాగస్వామ్యం ఎంతో కీలకమని జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు.శుక్రవారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో 'ఆదర్శ గ్రామం -- ఆవశ్యకత' అంశంపై మినీ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీని ఏర్పాటు చేశారు. సమిష్టి నిర్ణయాలు, ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి లక్ష్యాలను విజయవంతంగా సాధించవచ్చని పబ్బు సులోచన పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ మక్కమల్ల తిరుమల--వెంకటేష్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం గ్రామానికి సువర్ణావకాశమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాప్రతినిధులు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో అన్ని రంగాల్లో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఉపసర్పంచ్ కస్తూరి శ్రీనాథ్ మాట్లాడుతూ, బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని, గ్రామాభివృద్ధికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్లు కె. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, కారోబార్ లింగమూర్తి, పంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, వార్డు సభ్యులు సురేష్, సాయిరాం, హసీనా, శ్రీనివాస్, సాగరిక, కళ్యాణి, రాజమణి, శశివదన, ఆంజనేయులు, చంద్రమౌళి, రాజు, ఆశా వర్కర్లు, సీఏలు, అంగన్‌వాడీ టీచర్లు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ల ఫోరం ఇన్చార్జిగా రమేష్ యాదవ్



**తిమ్మాపూర్ ఆగస్టు 7 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
వార్డ్ మెంబర్ల ఫోరం మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జిగా బాకారపు రమేష్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నాగబెల్లి జ్యోతి,జిల్లా ఇంచార్జ్ బండారి భరత్ ఆయన నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలికి మరియు జిల్లా ఇంచార్జ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ ముందుంటానని, ఫోరంను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని రమేష్ యాదవ్ ఈ సందర్భంగా వెల్లడించారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి - కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా ఆగస్టు 7:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఈ నెల 15వ తేదీన భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో శుక్రవారం మినీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య పనులను నిర్వహించాలని మెదక్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిని, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. ....**
పకడ్బందీగా పార్కింగ్, బారికేడ్లు, బందోబస్తు, స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీవో రమాదేవి, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## నూతన గృహం ఆనందాలకు నిలయంగా మారాలి



**యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి**
**పటాన్ చెరు, ఆగస్టు 7, (తెలంగాణ వాణి):**
పటాన్‌చెరు పట్టణ పరిధిలోని సాయిరాం కాలనీలో శుక్రవారం రోజున సాదబోని నర్సింగ్ రావు దంపతుల నూతన గృహప్రవేశ వేడుక జరిగింది. ఈ శుభకార్యానికి తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి అతిథిగా హాజరయ్యారు. గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ఆదిత్యరెడ్డికి సాదబోని నర్సింగ్ రావు స్వాగతం పలికారు. నూతన గృహాన్ని సందర్శించి, లక్ష్మీనారాయణుల ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. నర్సింగ్ రావు దంపతులకు శాలువాతో సత్కరించి ఆదిత్యరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకలో కాలనీ వాసులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఎండీ కాలనీలో విషాదం..గుండెపోటుతో ఆఫీస్ సబార్డినేటర్ మృతి



**తిమ్మాపూర్ ఆగస్టు 7( తెలంగాణ వాణి ప్రతి )**
తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీ డివిజన్-1 కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఫసియుద్దీన్ (50) గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు.కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం సుమారు 4:00 గంటల సమయంలో ఆయనకు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది తలెత్తింది. దీంతో అధికారుల అనుమతి తీసుకుని ఆయన ఇంటికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఆయనకు ఒక్కసారిగా తీవ్ర గుండెపోటు రావడంతో రోడ్డుపైనే కుప్పకూలిపోయారు.వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు అప్రమత్తమై ఆయన్ను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే, ఆసుపత్రికి చేరుకునేసరికే ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. సహ ఉద్యోగులు, అధికారులతో ఎల్లప్పుడూ కలివిడిగా ఉండే ఫసియుద్దీన్ ఆకస్మిక మృతి వార్తతో ఎల్ఎండీ కాలనీ డివిజన్ కార్యాలయంలో తీవ్ర విషాదం అలుముకుంది. తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఈ వార్తతో శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుని కుటుంబానికి పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తల్లిపాలే శిశువుకు శ్రీరామ రక్ష

**ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన**
**ధర్మారం, ఆగస్టు 07(తెలంగాణ వాణి )**
ధర్మారం మండలం పత్తిపాక, బొమ్మారెడ్డిపల్లి, ఎర్రగుంటపల్లి, కొత్తపల్లి గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన, పత్తిపాక ప్రాథమిక పాఠశాలప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న హాజరై మాట్లాడారు. పుట్టిన శిశువుకు తల్లిపాలు అత్యంత శ్రేష్టమైన ఆహారం.మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ తల్లిపాల వారోత్సవాల ఉద్దేశం గురించి తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యత, శిశు సంరక్షణ, పోషకాహారం గురించి చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించుట జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వినోద, వరలక్ష్మి, గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.







## అంతర్గాం పరిధిలో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అంతర్గాం, ఆగస్టు,7 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు ముఖ్య సమాచారం అందించారు.ఆగస్టు రెండవ శనివారం సందర్భంగా 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం, అకేనపల్లి పరిధిలో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మరమ్మతు పనుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అకేనపల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అంతర్గాం ఏ ఈ ఆశ శంకర్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు.



## ప్రభుత్వ పాఠశాలకు టీవీ అందజేత

**కోరుట్ల రూరల్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
రాచమడుగు శ్రీనివాస్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని రైల్వే వాకర్స్ అసోసియేషన్, ఇండోర్ స్టేడియం కోరుట్ల ఆధ్వర్యంలో కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు టీవీని బహుకరించారు. విద్యార్థుల విద్యా, అవగాహన కార్యక్రమాలకు ఉపయోగపడేలా టీవీని పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన నిర్వాహకులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగుల నరేశం, పాఠశాల సిబ్బంది, సర్పంచ్ లతరమేష్ ,మాజీ సర్పంచ్ అంజయ్య,రైల్వే వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాడాల నారాయణ గౌడ్, కార్యదర్శి రాచమడుగు శ్రీనివాస్ రావు, కోశాధికారి అన్నమనేని సతీష్ రావు, బెజ్జంకి శ్రీనివాస్ రావు, బండ రాజవీర్, వి. రాజేశ్వర్ రావు, మండలోజు రవీందర్, పి. కిషోర్, కె. తిరుమల్, ఇల్లెందుల రాజేందర్, పి. లక్ష్మీనారాయణ, బెల్లాల సత్యనారాయణ, సాదుల ప్రదీప్, పి. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నంలో ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



**శంకరపట్నం, ఆగస్టు 7 (తెలంగాణవాణి)**
మండల కేంద్రం కేశవపట్నంలో ఎంఆర్పీఎస్ -- ఎంఎస్పీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ కరీంనగర్ జిల్లా నాయకుడు, శంకరపట్నం మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణతో పాటు పేద, అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఎంఆర్పీఎస్ మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తోందన్నారు. కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఉద్యమ లక్ష్యమని, గ్రామ స్థాయి నుంచి నూతన కమిటీలను ఏర్పాటు చేసి యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆడెపు నర్సయ్య మాదిగ, కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ, కలకోట సమ్మయ్య మాదిగ, కోడూరి మహేష్ మాదిగ, రామగిరి భూమన్న మాదిగ, సముద్రాల శంకర్, మెరుగు సురేష్, శెనిగరపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గట్టు తిరుపతి జన్మదిన వేడుకలు



**శంకరపట్నం, ఆగస్ట్ 7 (తెలంగాణవాణి)**
కరీంనగర్ డిసిసి కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ జన్మదిన వేడుకలు శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉదయం మండల కేంద్రానికి చేరుకున్న గట్టు తిరుపతికి పార్టీ శ్రేణులు స్వాగతం పలికే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకల శిబిరానికి ఆహ్వానించారు. అక్కడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు టిపిసిసి మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరుకాగా గట్టు తిరుపతి అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాచాపూర్ మాజీ సర్పంచ్, డిసిసి కార్యదర్శి కి పార్టీ శ్రేణులు, అభిమానులు శాలువా కప్పి, గజమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు గోపగోని బసవయ్య గౌడ్, గాజుల మహేష్ గౌడ్, కీసర సంపత్, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు, గొట్టే మధు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు కీలకం

### ఎస్సై తక్యుద్దీన్




**రాజపేట, ఆగస్టు:(తెలంగాణ వాణి విలేకరి)**
నేరాలను నియంత్రించాలంటే సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని రాజపేట ఎస్సై తక్యుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో నిర్వహించిన సీసీ కెమెరాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు, దుకాణాలు పరిశ్రమల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీటీవీ ఫుటేజ్ నేరాల ఛేదనలో పోలీసులకు కీలక ఆధారంగా నిలుస్తుందని, నేరస్థుల్లో భయాన్ని కలిగించి నేరాల నివారణకు దోహదపడుతుందని తెలిపారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయగలమని ఆయన అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి



**తిమ్మాపూర్, ఆగస్టు 7, ( తెలంగాణ వాని ప్రతినిధి )**
ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, "హర్ ఘర్ తిరంగా" తిరంగా యాత్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్ లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ నెల 10 నుండి దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రారంభమవుతుందని, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. అలాగే ఆగస్టు 12 నుండి 14 వరకు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు, స్మారక చిహ్నాల వద్ద పరిశుభ్రతా కార్యక్రమాలు, మండలాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఇదే సమయంలో ప్రభుత్వం కొత్త పెన్షన్ నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 ఏళ్ల నుండి తిరిగి 57 ఏళ్లకు తగ్గించాలని, వితంతు పెన్షన్‌కు విధించిన వయోపరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి కల్యాణ్ చంద్ర , జిల్లా ఈసీ మెంబర్ మావురపు సంపత్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమీక్ష



**జమ్మికుంట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మండల అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులతో కలిసి అభివృద్ధి పనులు, వ్యవసాయం, తాగునీరు, వైద్యం, విద్య, విద్యుత్, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా, డీఏపీ ఎరువులు కొరత లేకుండా అందించాలని, యాప్ విధానం కాకుండా నేరుగా ఎరువుల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక సమస్య పరిష్కారం, ఆయిల్‌పామ్ సాగు ప్రోత్సాహం, తనుగుల చెక్‌డ్యామ్ మరమ్మతులు, కన్నెపల్లి పంపుల ప్రారంభం, ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల లభ్యత, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ అందుబాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మోరపెల్లిలో ఘనంగా అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు




**జగిత్యాల: ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు అందించాలని, తొలి ఆరు నెలల పాటు శిశువుకు పూర్తిగా తల్లిపాలనే ఇవ్వాలని సూచించారు. తల్లిపాల ద్వారా శిశువులో రోగనిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యంగా ఎదుగుతాడని వివరించారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో అవసరమని తెలిపారు.అనంతరం ఏడు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు గుడ్లు, బాలామృతం, టి.హెచ్.ఆర్.ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ అగునూరి గంగరాజం, పంచాయతీ కార్యదర్శి హుమేరా, డాక్టర్ అనూశ, ఏఎన్ఎం శిరీశ, అంగన్వాడీ టీచర్లు సంకోజి పద్మారాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్త సత్యవాణి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐగా పదోన్నతి

**జగిత్యాల: ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న వావిలాల గంగాధర్, అబ్దుల్ రషీద్‌లు ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం కరీం నగర్ ఆర్ఐఓ మోహన్ వారికి స్టార్ అలంకరించి పదోన్నతిని అధికారికంగా అందజేశారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా జోనల్ ఇన్‌స్పెక్టర్ బాణాల రాజేందర్, ఇంటెలిజెన్స్ విభాగం రిటైర్డ్ ఎస్సై వెంకన్నలు పదోన్నతి పొందిన గంగాధర్, అబ్దుల్ రషీద్‌లను అభినందించారు. భవిష్యత్తులో మరింత సమర్థ వంతంగా విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## రోస్టర్ విధానం సవరించి, మాలలకున్యాయంచేయాలి. ఆరె కిశోర్

**హుస్నాబాద్ ఆగస్టు 07 (తెలంగాణ వాణి ఆర్ సి)**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అంగన్‌వాడీ నియామక నోటిఫికేషన్‌లో హుస్నాబాద్ నియోజక వర్గానికి సంబంధించిన పోస్టుల రిజర్వేషన్ కేటాయింపులో ఎస్‌ఎస్సి జీ 3లోని మాల, అనుబంధ ఉపకులాలకు ఒక్క పోస్టు కూడా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ ఆరోపించారు.ఇతర వర్గాలకు, ముఖ్యంగా ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి పోస్టులుకేటాయించినప్పటికీ, రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లకు అర్హులైన ఎస్‌ఎస్సి జీ 3లోని మాల, అనుబంధ ఉపకులాలను పూర్తిగా విస్మరించడం ఆందోళనకరమని అన్నారు.ఎస్సి 3లోని మాల, అనుబంధ ఉప కులాలకు ఒక్క పోస్టు కూడా ఎందుకుకేటాయించ లేదని ఆయన ప్రశ్నించారు. డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్లు మాల, అనుబంధ ఉపకులాలకు వర్తించవా అని నిలదీశారు.ఎస్సి వర్గంలోని ఒక ఉపవర్గానికి పూర్తిగా అవకాశంలేకుండాచేయడం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. మాల, అనుబంధ ఉపకులాల యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు దూరమయ్యేలా రోస్టర్ విధానం అమలవుతోందని విమర్శించారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ప్రతి వర్గానికి సమానంగా అందేలా ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని తక్షణమే పునఃసమీక్షించి, ఎస్సి జీ 3లోని మాల, అనుబంధ ఉపకులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు రద్దు చేయాలి : సీపీఐ

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**
కంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ నిర్వహిస్తున్న ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నంలో కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రచార యాత్రలో సీపీఐ పార్టీ జిల్లా నాయకులు సుతారి రాములు, ఎండి ఉస్మాన్, రాజన్న, వంశీ, రమేష్, మహిళ నాయకురాలు



యెన్నం రాధా, కొక్కులశాంత, ఫిర్దోష్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 12 వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**ధర్మారం, ఆగస్టు 07 (తెలంగాణ వాణి )**
1905లో ఇదే రోజున ప్రారంభమైన స్వదేశీ ఉద్యమానికి గుర్తింపుగా, చేనేత కార్మికుల సేవలను గౌరవిస్తూ, చేనేత వస్త్రాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. 1905 ఆగస్టు 7న కలకత్తా టౌన్ హాల్ లో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని చేనేత రాంగాన్ని ప్రోత్సహించడానికి యువత డిజైనర్లు ఆకర్షించడానికి ప్రభుత్వం హ్యాండ్లూమ్,హ్యాకథన్ వంటి నూతన వేదికలను పరిచయం చేయడం చేసింది. లక్షలాదిమంది చేనేత కార్మికులకు ముఖ్యంగా మహిళా సాధికారతకు ఇది కీలకంగా ఆధారంగా నిలుస్తోంది. చేనేత ఉత్పత్తులను ఆదరించడం ద్వారా మన సంస్కృతిని, స్వదేశీ కళాకారులను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. చేనేత వస్త్రాల గొప్పదనం మరియు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పవర్లూమ్ కార్మిక సంఘం అధ్యక్షుడు గాజంగి కొమురయ్య ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు న్యాయవాది బొట్లలక్ష్మీ నరసయ్య, పట్టణ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు డాక్టర్ కామిని శ్రీనివాస్, నాయకులు సామల రాజయ్య, కుంట రాజు, గోనె దేవయ్య, దేవసాని సత్యనారాయణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలు అమృతం లాంటివి.. సూపర్వైజర్ కే.రమణ

**డిండి ఆగస్టు 7( తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో తల్లిపాల వారోత్సవాల భాగంగా సూపర్వైజర్ రమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ శిశువు జన్మించిన వెంటనే ముర్రుపాలు తాగించాలి. శిశువు పుట్టి నుంచి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టించాలి. తల్లిపాలు బిడ్డ మానసిక శారీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయని అన్నారు. తల్లి ఇచ్చే మొదటి పాలల్లో వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూర్ గ్రామ సర్పంచ్ బి. కొండలు, తల్లులు బాలింతలు గ్రామ ప్రజలు మరియు



అంగన్వాడి టీచర్లు వస్తేర్ రాణి, యాదమ్మ, జయమ్మ, ఏడబ్ల్యూహెచ్ అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

**రాయికల్: ఆగస్టు 07(తెలంగాణ వాణి):**
సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు.శుక్రవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే కంటి వైద్య శిబిరం రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో 127 మందికి కంటి పరీక్షలు చేయగా 54మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 3549 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,చార్టర్డ్



ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు,టెక్నీషియన్ ప్రభాకర్,కౌన్సిలర్ పురె శ్రీధర్,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్,మచ్చ శేఖర్,కొమ్ముల ఆదిరెడ్డి,దాసరి గంగాధర్,కట్ల నర్సయ్య,కుర్మ సుదర్శన్ రెడ్డి,నిమ్మల వెంకట్ రెడ్డి,గంట్యాల ప్రవీణ్,మండలోజు శ్రీనివాస్,ఏలిగేటి అనిల్,వాసం రాజేందర్,పులి రమేష్, అశోక్,సత్యనారాయణ,గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత

- ప్రణాళిక బద్ధంగా నిధుల కేటాయింపు
- నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి
- శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- బీరంగూడ డివిజన్లో 8.55 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.

**పటాన్ చెరు, ఆగస్టు 7, (తెలంగాణ వాణీ);**
ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని..ప్రజా సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బీరం గూడ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ.8.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలను దశల వారీగా అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. నిరంతరం క్షేత్ర స్థాయిలో



పర్యటిస్తూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుంటూ అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, డి ఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కృష్ణ, మల్లేష్, గోపాల్, బాశెట్టి కృష్ణ, తులసి రెడ్డి, జగదీష్, దాసు, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, సునీత, శ్రీకాంత్, గోవింద్, జ్ఞానేశ్వర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**హైదరాబాద్ /శేరిలింగంపల్లి ఆగస్టు07 (తెలంగాణ వాణి విలేకరి )**
తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ లు దివ్యాంగులకు ఇవ్వాలని రంగారెడ్డిజిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.కిరణ్మయి ఐఏఎస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. మాటా డుతూ ఇందిరమ్మ ఇండ్లు గత ప్రభుత్వం లో కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మిగిలిన వాటిని జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు 5.శాతం ఇండ్లు కేటాయించి గ్రౌండ్ ఫ్లోర్ లో ఇవ్వాలని కోరారు.ఈకార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు ఆరిఫ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రామాణికంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ రూపొందించాలి

### జనగణన సంచాలకులు భారతి హోళీకేరి



**జగిత్యాల: ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ (డి.సి.హెచ్.బి.)ను అత్యంత ప్రామాణికంగా, నాణ్యతా ప్రమాణాలతో రూపొందించాలని జనగణన సంచాలకులు (డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్) భారతి హోళీకేరి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె దృశ్య మాధ్యమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన వివరాలను సమగ్రంగా సేకరించి, కచ్చితత్వం మరియు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు

## 11వ,వార్డు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు.



**హుస్నాబాద్ జులై 7 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని 11వ,వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ అంగన్వాడీ కేంద్రం 6 లో తల్లి పాలవారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై మాట్లాడుతూ శిశువుకు తొలి ఆరునెలలుతల్లిపాలు శ్రేష్ఠమైనవని తెలిపారు. తల్లిపాలతో శిశువు వ్యాధి నిరోధకశక్తిపెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డ బరువు,ఎత్తుఎదుగుదలకు దోహదపడతాయని అన్నారు. తల్లి బిడ్డకు పాలు పట్టడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ రాదన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేంత వరకు తల్లి పాలు పట్టాలన్నారు. వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి ఏడో తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ మేరకు 11 వార్డు అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలకార్యక్రమంలో వార్డుగర్భిణీలు,బాలింతలు, మహిళలు పాల్గొని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తుల స్వరూప, బూరుగు లత, కొండ రజిత, అంగన్వాడీ టీచర్ సునీత, ఆయా లక్ష్మి, వార్డు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట ఎస్సైగా ఎండి తక్యుద్దీన్ బాధ్యతల స్వీకరణ



**రాజపేట ఆగస్టు: 07(తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఎండి తక్యుద్దీన్ బాధ్యత స్వీకరించారు.

## బాసర ఐఐఐటీలో ఎంపికైన విద్యార్థులకు ఘన సన్మానం



**తెల్లాపూర్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జెడ్పీహెచ్ఎస్ తెల్లాపూర్‌కు చెందిన విద్యార్థులు బాసర ఐఐఐటీలో ప్రవేశాలకు ఎంపిక కావడంతో శుక్రవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఎంపికైన విద్యార్థులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందించారు. కృషి, పట్టుదలతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత విజయాలు సాధించగలరని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని ఉపాధ్యాయులు తెలిపారు.

## వ్యాయామ అధ్యాపకులు జగన్మోహన్ రెడ్డి కన్నుమూత

### గురువు అంతిమయాత్రలో పాడేమోసి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి: ఆగస్టు 7,(తెలంగాణ వాణి ప్రతినిధి)**



వేలాది మంది విద్యార్థులను క్రమశిక్షణ గల యువతగా తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి మరణం ఆయన శిష్య బృందానికి తీరని లోటని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శు క్రవారం ఉదయం వృద్ధాప్యంతో కన్నుమూశారు. దశాబ్దాలుగా విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు కృషి చేసిన ఆయన మరణం విద్యా రంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అంతిమ యాత్రలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఆయన శిష్య బృందం పెద్ద సంఖ్యలో హాజరై పాడేమోసి ఘనంగా నివాళులర్పించారని ఆయన తెలిపారు. పూలతో అలంకరించిన పార్థివ దేహానికి శిష్య బృందం పాదాలకు నమస్కరించి గురువు రుణాన్ని తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, పెద్దయ్య,భీంరెడ్డి వెంకటరెడ్డి, మురళి, నాగార్జున్,రఘువీర్ రెడ్డి,రవిశంకర్, ట్రాన్స్కో చంద్ర శేఖర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టుకు నాగుర్ల పరామర్శ



**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( ఆగస్టు 7)**
: ఆత్మకూరు మండలానికి చెందిన వరంగల్ వాయిస్ రిపోర్టర్ సముద్రాల విజేందర్ తండ్రి సముద్రాల మొగిలి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్ళి. రిపోర్టర్ ను మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మొగిలి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు.నాగుర్ల వెంకటేశ్వర్లు తో పాటు కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ్‌రెడ్డి, చిరంజీవి (బాబూమియా), స్వామి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చౌటుప్పల్ లో చేనేత సహకార పతాక ఆవిష్కరణ



**చౌటుప్పల్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని చౌటుప్పల చేనేత సహకార సంఘము భవనము నందు అధ్యక్షులు బడుగు మోహన్ బాబు పతాక అవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్, కార్యదర్శి కాటబత్తిని భీమయ్య , కోశాధికారి బడుగు సావిత్రి, కార్యవర్గము సభ్యులు, పారిశ్రామికులు ప్రముఖులు బడుగు లక్ష్మయ్య, గుర్రం నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**నారాయణపూర్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ లోని శుక్రవారం బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి మామ ముస్కు నరేందర్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డియన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భానూరు లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

### క్షిపణి సాంకేతిక పై ప్రత్యక్ష అవగాహన

**పటాన్ చెరు, ఆగస్టు 7, (తెలంగాణ వాణి)**
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (ఏఐడీఎస్) విభాగాల విద్యార్థులు, భారతదేశంలోని ప్రముఖ రక్షణ ఉత్పాదక సంస్థలలో ఒకటైన భానూరులోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)ను సందర్శించి, భారతదేశపు అధునాతన క్షిపణి సాంకేతికతపై ప్రత్యక్ష అవగాహనతో పాటు విలువైన పారిశ్రామిక అనుభవాన్ని పొందారు. ఈ పర్యటన సందర్భంగా, విద్యార్థులు ఆధునిక క్షిపణి సాంకేతికతలపై ఒక విజ్ఞానదాయక సదస్సులో పాల్గొన్నారు. అలాగే వారికి మిలన్, కొంకుర్స్, ఇన్వర్, కొంకుర్స్-ఎం వంటి ట్యాంక్ విధ్వంసక గైడెడ్ క్షిపణి వ్యవస్థల గురించి బీడీఎల్ అధికారులు పరిచయం చేశారు. అంతే కాకుండా, ఆస్ట్రా గగనతల క్షిపణి, దానిని ఎస్.యూ-30, మిరాజ్ యుద్ధ విమానాలలో అనుసంధానించడం గురించి తెలుసుకునే అవకాశం కూడా వారికి లభించింది. గీతం విద్యార్థి బృందం బీడీఎల్ లోని ప్రెసిషన్ మ్యానుఫ్యాక్చరింగ్ విభాగాన్ని పర్యటించి, అక్కడ అత్యంత కచ్చితత్వంతో కూడిన సీ.ఎన్.సీ. మెషిన్లు, కీలకమైన క్షిపణి భాగాల



ఉత్పత్తిని ప్రత్యక్షంగా పరిశీలించారు. కొంకుర్స్ క్షిపణి లాంచర్ వ్యవస్థ ప్రత్యక్ష ప్రదర్శన, క్షిపణి అసెంబ్లీ విభాగాన్ని సందర్శించడం ద్వారా, అధునాతన క్షిపణి వ్యవస్థల తుది అసెంబ్లీ, మోహరింపు యంత్రాంగాల గురించి విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన కలిగింది. రక్షణ ఇంజనీరింగ్, ప్రెసిషన్ మ్యానుప్యాక్చరింగ్, ఆటోమేషన్, స్వదేశీ సాంకేతిక ఆవిష్కరణలపై విద్యార్థుల అవగాహనను గణనీయంగా పెంచింది. అదే సమయంలో, తరగతి గది అభ్యాసాన్ని పారిశ్రామిక అనుభవంతో అనుసంధానించడం ప్రాముఖ్యతను కూడా ఇది నొక్కి చెప్పింది. గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సమన్వయంతో జరిగిన ఈ పారిశ్రామిక పర్యటన, 30 మంది విద్యార్థులు, ఐదుగురు అధ్యాపకులకు భారతదేశపు స్వదేశీ క్షిపణి ఉత్పాదక సాంకేతికతలు, అధునాతన రక్షణ ఉత్పత్తి వ్యవస్థలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది. గీతం విద్యార్థి బృందాన్ని బీడీఎల్ మానవ వనరుల విభాగాధిపతి గంగయ్య స్వాగతించగా, అదే విభాగానికి చెందిన శిక్షణాధికారి నందని, ఇతర అధికారులు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి బీడీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్) నాగేశ్వరరావు, దేశ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేయడంలో క్రమశిక్షణ, సమష్టి కృషి, సాంకేతిక నైపుణ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బీడీఎల్ యాజమాన్యం, సాంకేతిక నిపుణులు చూపిన ఆత్మీయ ఆతిథ్యానికి, అలాగే విద్యార్థులకు సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని అందించినందుకు గీతం బృందం కృతజ్ఞతలు తెలియజేసింది. పారిశ్రామిక సందర్శనను విజయవంతంగా నిర్వహించి, భారతదేశ రక్షణ సాంకేతిక రంగంలో అనుభవపూర్వక అభ్యాసానికి వీలు కల్పించినందుకు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# దేశవ్యాప్తంగా ఓబీసీల ఐక్య ఉద్యమాలు అవసరం

### -- డా.సంగని మల్లేశ్వర్

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( ఆగస్టు 7 )**



: దేశవ్యాప్తంగా ఓబీసీలు ఐక్యంగా ఉద్యమాలు చేపట్టి తమ హక్కుల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డా.సంగని మల్లేశ్వర్ అన్నారు.మండల్ డే సందర్భంగా బెంగళూరులోని సిటీ యూనివర్సిటీలో 11వ జాతీయ ఓబీసీ మహాసభ ఘనంగా నిర్వహించారు. రాష్ట్రీయ ఓబీసీ మహాసంఘం జాతీయ అధ్యక్షుడు భవన్ రావు తైవాడే అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సమన్వయకర్తగా వ్యవహరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ ఓబీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు,హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓబీసీల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ మాట్లాడుతూ ఓబీసీలకు రావాల్సిన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ సందర్భంగా డా.సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలు కుల, ప్రాంత, రాజకీయ విభేదాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.జనాభా ప్రాతిపదికన ఓబీసీలకు



సామాజిక,రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.మహాసభలో తెలంగాణ నుంచి ఓబీసీ సలహాదారు వి. హనుమంతరావు,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మల్సానాచారి,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, గుజ్జా కృష్ణ, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రమ్ గౌడ్, శ్యాంకుర్మ తదితరులు పాల్గొన్నారు.దేశంలోని 21 రాష్ట్రాల నుంచి సుమారు మూడు వేల మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు.ఓబీసీల సంక్షేమం, హక్కులు,రిజర్వేషన్లు తదితర అంశాలపై మొత్తం 26 తీర్మానాలను మహాసభలో ప్రవేశపెట్టగా,ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

# తిరుమలయ్య గుట్ట రోడ్డు బాగు చేయాలి

**వనపర్తి : ఆగస్టు 7, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తిరుమలయ్య గుట్ట రోడ్డు ప్రమాదభరితం ఉంది త్వరగా రిపేరు చేయించాలని ఎమ్మెల్యేకు ఐక్యవేదిక, భక్తుల కోరారు.లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని డా" సతీష్ యాదవ్ తెలిపారు.శుక్రవారం ఏడవ తారీకు యధావిధిగా భక్తులు ఏడుకొండలు ఎక్కి తిరుమలను స్వామిని దర్శించుకున్న తరువాత అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా"సతీష్ యాదవ్ కు భక్తులంతా రోడ్డు గురించి విన్నవించుకుంటే, మీ తరఫున ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేస్తున్నట్టు మాట్లాడుతూ వచ్చేది శ్రావణమాసం ఈ మాసంలో దాదాపు 5 శనివారాలలో వేలాదిగా వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని, వారికి ప్రమాదాలు జరగకుండా పాడైపోయిన రోడ్డును వెంటనే వేయించాలని వనపర్తి ఎమ్మెల్యేను, ఎంపీని కోరారు.ఎందుకంటే చుట్టుపక్కల గ్రామాల్లో ఉండే ప్రజలు, వనపర్తి పట్టణ ప్రజలు ఆటోలలో, కార్లలో,



ట్రాక్టర్ లలో, బైక్ లపై తిరుమల గుట్టకు వస్తారు. కానీ రోడ్డు మొత్తం పాడై గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా అయినది కనుక వెంటనే రిపేర్ చేయిస్తూనే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని లేకుంటే ఏదైనా ప్రమాదాలు జరిగి అసౌకర్యం కలిగి స్తాయని, వెంటనే రోడ్డు రిపేరు చేయాలని ముక్తకంఠంతో అందరు కోరారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ, ఏడవ తారీఖు వచ్చే భక్తులు పాల్గొన్నారు.

# భూగర్భ జల సంరక్షణకు ఇంకుడు గుంతలు

- దేవలమ్మ నాగారంలో జలసిరి కార్యక్రమం
- సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్

**చౌటుప్పల్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
భూగర్భ జల సంరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలసిరి కార్యక్రమాన్ని మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో శుక్రవారం ప్రారంభించి జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షపు నీరు భూగర్భంలోకి వెళ్లేందుకు ఇంకుడు గుంతలు దోహదపడతాయన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా, నీటి మట్టాల పెంపుదలకు ఇంకుడు గుంతలు ప్రాముఖ్యత వహిస్తాయన్నారు. గ్రామంలో సాధ్యమైనంత వరకు ఇంకుడు గుంతలు నిర్మించాలని పిలుపునిచ్చారు.






### తల్లిపాలు.. అమృతంతో సమానం

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నపాసన కార్యక్రమాలు నిర్వహించారు. సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు తప్పనిసరి అనీ, చిన్నారి ఎరుగుదలకు తల్లిపాలు శ్రేష్టమన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్వాడీల ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఫుడ్ వద్దు తల్లిపాలే ముద్దు

**హుజూర్ నగర్ ఆగస్టు 7 తెలంగాణ వాణి**
హుజూర్ నగర్ పరిధిలోని తిలక్ నగర్ నందు అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్. రేణుక ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ "తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం " ఆ పాలు జీవితాంతం రక్షణగా ఉంటుందని బిడ్డ పుట్టిన ఆరునెల వరకు తల్లిపాలనే ఇవ్వాలని వేరే ఇతర పదార్థాలు కానీ బిడ్డకు వాడకూడదని ఆమె తెలియజేశారూ ఈ కార్యక్రమంలో గర్భిణి స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు పాల్గొన్నారు





## జెడ్‌పీహెచ్ఎస్ తెల్లాపూర్‌లో ఘనంగా బోనాల వేడుకలు

**తెల్లాపూర్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోతురాజు వేషధారణ, బోనం ఊరేగింపు, సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## పెద్ది సుదర్శన్‌రెడ్డికి ప్రముఖుల నివాళి



**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఆగస్టు 07)**
: ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. నల్లవెల్లిలోని పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసానికి వెళ్లిన నాగుర్ల వెంకటేశ్వర్లు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీరెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, బండి రజనీకుమార్, సారంగపాణి, మురళి, చిరంజీవి (బాబూమియా), స్వామి, కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ పోస్టుల భర్తీలో పారదర్శకత పాటించాలి

### జేపీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్

**వనపర్తి : ఆగస్టు 7, (తెలంగాణ వాణి ప్రతినిధి)**



వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో హానరేరియం ప్రాతిపదికన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ట్యూటర్లు, సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం నియామక ప్రక్రియలో ఎటువంటి పైరవీలు, సిఫార్సులు, రాజకీయ ఒత్తిళ్లు లేదా అవినీతికి తావు లేకుండా పూర్తిగా అర్హత, మెరిట్, నిబంధనల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయాలని ఆయన కోరారు.నియామక ప్రక్రియలో పాల్గొనే ప్రతి అభ్యర్థికి సమాన అవకాశాలు కల్పించి, ఇంటర్వ్యూలు, ధ్రువపత్రాల పరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని, ఎంపికైన అభ్యర్థుల మెరిట్ జాబితా, మార్కుల వివరాలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.వైద్య విద్యా వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెంపొందించేందుకు ఈ నియామకాలు నిష్పాక్షికంగా జరగడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఏవైనా అవకతవకలు లేదా అక్రమాలు చోటుచేసుకుంటే భారతీయ జనతా పార్టీ తరఫున ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు .ప్రజాధనం, ప్రభుత్వ సంస్థల విశ్వసనీయతను కాపాడే బాధ్యత అధికారులపై ఉందని, అందువల్ల నియామక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు

**చౌటుప్పల్ ఆగస్టు 7 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. తంగడపల్లి అగ్రికల్చర్, లింగోజిగూడెం అగ్రికల్చర్, జిబ్లక్ పల్లి అగ్రికల్చర్, చిన్నకొండూరు అగ్రికల్చర్ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని చౌటుప్పల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజుల సతీష్ తెలిపారు.

# కె యు మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

**హనుమకొండ, కాకతీయ యూనివర్సిటీ, తెలంగాణ వాణి 07/08/2026**

లక్ష్యం లేని విద్య, దారం లేని గాలిపటంలాంటిది, అని కాకతీయ యూనివర్సిటీ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి అన్నారు," విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణం లో, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య కే. భిక్షాలు అధ్యక్షతన, 2026--27 విద్యా సంవత్సరానికి బి.టెక్ మొదటి సంవత్సరం నూతనం గా ప్రవేశాలు పొందిన విద్యార్థిని లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని విద్యార్థిని లు, తల్లితండ్రుల ను ఉద్దేశించి ప్రసంగించారు, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం క్రమశిక్షణ, అంకితభావం, దృఢ సంకల్పంతో నిరంతరం శ్రమించాలని సూచించారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంతో పాటు ఇంటర్నెట్, కృత్రిమ మేధస్సు సాధనాలు, ఆన్‌లైన్ వీడియో లెక్చర్లు, డిజిటల్ లెర్నింగ్ వనరులను సమర్థంగా వినియోగించు కోవాలని సూచించారు. సమయ నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చి, పనులను ప్రాధాన్యతా క్రమంలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించడం ద్వారా లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. కీనోట్ స్పీకర్ డా. బి. స్ఫూర్తి, మానవీయ మరియు సామాజిక శాస్త్రాల విభాగం, ఎన్ఐటీ వరంగల్, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. కళాశాల జీవితం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అత్యంత కీలకమైన దశ అని పేర్కొంటూ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు, జట్టు భావన మరియు విలువలతో కూడిన విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను




అధిరోహించవచ్చని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని, అపజయాలను విజయానికి మెట్లుగా భావించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కాకతీయ విశ్వవిద్యాలయం మరియు విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ చరిత్ర, విద్యా ప్రమాణాలు, ఆధునిక మౌలిక వసతులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ సౌకర్యాలు, అధ్యాపకుల నైపుణ్యం, పరిశోధనా అవకాశాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న అకడమిక్ మరియు సహపాఠ్య కార్యక్రమాల గురించి సమగ్రంగా వివరించారు. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమ కన్వీనర్ ఎస్. సాహితి, సహాయ ఆచార్యులు, ఈఈఈ విభాగం, నూతన విద్యార్థులకు కళాశాలలోని విద్యా విధానం, విద్యార్థుల బాధ్యతలు మరియు అకడమిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. సహ కన్వీనర్ టి. వెంకటేష్, సహాయ ఆచార్యులు, కళాశాల సాధించిన విశిష్ట విజయాలను వివరించారు. ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి క్రీడా విజయాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ కార్యకలాపాలు, సాంకేతిక ఉత్సవాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల చేపడుతున్న కార్యక్రమాలను వివరించి, ప్రతి విద్యార్థి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రథమ సంవత్సరం ఇన్‌చార్జ్ డా. శ్రీరామ్ జ్యోత్స్న ఆగస్టు 11 నుండి 16 వరకు నిర్వహించనున్న ఇండక్షన్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కళాశాల వాతావరణం, అధ్యాపకులతో పరిచయం, అకడమిక్ విధానం, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసం, యోగా, విలువల విద్య, కెరీర్ మార్గదర్శకత్వం తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపరింటెండెంట్ వీరు నాయక్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, రూసా ఫెలోస్, పరిశోధన విద్యార్థులు, నూతన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం నూతన విద్యార్థులు కళాశాల విద్యా వాతావరణం, అధ్యాపకుల మార్గదర్శకత్వం మరియు విశ్వవిద్యాలయం అందిస్తున్న అవకాశాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తమ విద్యాభ్యాసాన్ని విజయవంతంగా కొనసాగించాలని సంకల్పించారు.



## ఉగ్ర నరసింహునీ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

**హుజూర్ నగర్ ఆగస్టు7 తెలంగాణ వాణి**

హుజూర్ నగర్ పట్టణానికి అతి సమీపాన స్వయంభుగా వెలిసిన స్వామి పడగ రాయి గుట్ట స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆ స్వామి సన్నిధిలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు అంతేకాకుండా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇట్టి అన్నదాన దాత"పడగరాయగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ వారు" ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం చేయడం గొప్ప భాగ్యముగా భావిస్తున్నాం అని వారు తెలియజేశారు అదేవిధంగా . ప్రతి శుక్రవారం భక్తులు తమ దాతృత్వం చాటుకుంటున్నారు స్వామి వారి సన్నిధికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఎంతో. బాధ్యతతో నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు .ఆలయ కమిటీ వారు ప్రతి శుక్రవారం అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నారు అదేవిధంగా. భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆ .దేవుని కరుణ కటాక్షాలు మీ మీద ఉండాలని ఆలయ కమిటీ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శాగం రెడ్డి కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి పొనుగుపాటి వెంకటేశ్వరరావు కోశాధికారి గుర్రం చిన్న వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు తోడేటి సర్వయ్య వీరవల్లి గురునాథం శంకరమ్మ అమరోజ్ నాగరాజ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



**వనపర్తి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్--ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి కొమ్మువారి మస్తాన్ మాదిగ మాట్లాడుతూ, పేద చిన్నారులకు ఉచిత వైద్యసేవలు అందించేందుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేసిన ఉద్యమం ఆరోగ్యశ్రీ పథకం ఆవిర్భావానికి పునాదిగా నిలిచిందని అన్నారు. పేదల ఆరోగ్య హక్కు కోసం ఆయన చేసిన సేవలను కొనియాడుతూ, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలు వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మీసాల నాగరాజు మాదిగ, గంధం గట్టయ్య మాదిగ, కేశపాగ కేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, గోవింద్ మాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోజరాజు, ఎస్సీ--ఎస్టీ మానిటరింగ్ సభ్యులు ద్వారపోగు వెంకటేష్, విశ్వం బాబు, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా కో-ఇంచార్జ్ మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, మచ్చ తిరుపతి మాదిగ కృష్ణ, బెంజిమెన్, వీహెచ్‌పీఎస్ నాయకులు గంధం కృష్ణయ్య, కుశ కుమార్, గంధం లక్ష్మయ్య, వంగాలి నాగరాజు మాదిగ, కొమ్ము గోపాల్ మాదిగ, పుట్టపగ అజయ్ మాదిగ, శ్రీకాంత్, నాగరాజు, కమ్యూనిస్టు నాయకులు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**మందమర్రి, ఆగస్టు 06 (తెలంగాణ వాణి)**

మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌లో గురువారం అక్రమంగా నిల్వ ఉంచిన 41 బస్తాల రేషన్ బియ్యాన్ని రామగుండం టాస్క్ ఫోర్స్,మందమర్రి పోలీస్ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి ఎస్సై నరేష్ తెలిపారు.మందమర్రి రెవెన్యూ, గ్రామ పరిపాలనా అధికారి, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం విద్యానగర్ కు చెందిన టేకు కనకయ్య ఇంటిలో తనిఖీలు చేపట్టామని ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 41 బస్తాల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని భద్రత నిమిత్తం విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ సమక్షంలో స్థానిక రేషన్ షాప్ నంబర్ 82/3062 అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకు తరలించి విక్రయించడానికి నిల్వ చేసినట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా, నిల్వ చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హేచ్చరించారు. ఈ మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

## బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు ఆహ్వానం



**ఎల్లారెడ్డి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఎల్లారెడ్డి పట్టణంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయంలో ఈ నెల 9న జరగనున్న బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావును మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే, బోనాల మహోత్సవాల్లో తప్పకుండా పాల్గొంటానని తెలిపారు. పండుగను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## అటవీ అధికారులు,గ్రామస్తులు సంయమనం పాటించండి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నిర్మల్, ఆగస్టు 07(తెలంగాణ వాణి ప్రతినిధి)**

కడెం మండలం ఉడుంపూర్ గ్రామంలో పోడు భూముల వివాదం నేపథ్యంలో అటవీ అధికారులు, గ్రామస్తులు సంయమనం పాటించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉడుంపూర్ గ్రామస్తులు, అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పోడు భూముల రైతులు, అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ విడివిడిగా చర్చించి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు తలెత్తినప్పుడు పరస్పర చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి జిల్లా పరిపాలన పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, గ్రామస్తులు శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ సమస్యలను చట్టబద్ధంగా




పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని, ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఉడుంపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతులమీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- **పంట మార్పిడి విధానాలతో రైతులకు నష్టం ఉండదు**
- **అందుబాటులోని నీటిని శాస్త్రీయంగా వినియోగించుకోవాలి**
- **వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి**
- **రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,**

**తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు**

**నిర్మల్, ఆగస్టు 07(తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయ రంగం, నీటి వినియోగం తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని, ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాల అమలు ద్వారా రైతులు నష్టాలను నివారించడంతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు పంటల వైవిధ్యంపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని





అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టిన పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, సాగు ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం అందించేందుకు గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా వర్షపాతం, పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలను సమీక్షించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సమావేశం అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు నీటి వినియోగం, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్ఓ రాథోడ్ రమేష్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ఆక్రమణ కలుపు మొక్కల నిర్మూలన

**ఎల్లారెడ్డి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో, కామారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ సహకారంతో లింగంపేట మండలంలోని జల్దిపల్లి, భవానిపేట్, మాంబోజిపేట్ గ్రామాల్లో విదేశీ ఆక్రమణ కలుపు మొక్కలపై అవగాహన, నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థీనియం (కాంగ్రెస్ గడ్డి), లాంటానా, సీమ తుమ్మ వంటి ఆక్రమణ మొక్కల వల్ల కలిగే నష్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించి, వాటిని గుర్తించి సురక్షితంగా తొలగించే విధానాన్ని వివరించారు. అనంతరం గ్రామస్థులు, పారా లీగల్ వాలంటీర్లు, ఈకో ఫాన్ సొసైటీ సభ్యులు కలిసి ఆక్రమణ కలుపు మొక్కలను తొలగించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈకో ఫాన్ సొసైటీ ప్రతినిధులు మెట్టు సాయి సంపత్ తలారి విక్రమ్, జిల్లా న్యాయ సేవా సంస్థ కు చెందిన పారా లీగల్ వాలంటీర్లు, యాదగిరి గౌడ్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ, విదేశీ ఆక్రమణ కలుపు మొక్కల నిర్మూలన అనేది పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం మరియు జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు అత్యంత అవసరమైన



ఉద్యమమని అన్నారు. గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తరించి, పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన కల్పించేందుకు ఈకో ఫాన్ సొసైటీ కృషి చేస్తుందని తెలిపారు. ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ బీట్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి సర్పంచ్ కల్లు ప్రేమల రాజు వేముల రాజా పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మరియు భవానిపేట్ హై స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ భవానిపేట గ్రామపంచాయతీ సెక్రటరీ స్రవంతి విద్యార్థులు తదితరులు మంబోజిపేట్ సర్పంచ్ కొండం నరసింహులు సెక్రటరీ శ్రీనివాసులు షేక్ హమీద్ విలేజి ప్రజలు తదితరులు పాల్గొని ఎఔజ విజయవంతం చేయడం జరిగింది

## కిట్స్ వరంగల్‌లో బి.టెక్ విద్యార్థులకు స్టూడెంట్ ఓరియంటేషన్

**హసన్ పర్తి ఆగస్టు 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్), వరంగల్‌లో 2026--27 విద్యాసంవత్సరానికి బి.టెక్ తొలి సంవత్సరం విద్యార్థుల కోసం స్టూడెంట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (ఎస్ఓపీ)ను ఆగస్టు 8 శనివారం క్యాంపస్‌లోని క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు కిట్స్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు తెలిపారు. కొత్తగా చేరిన విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి తప్పనిసరిగా హాజరుకావాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాల మౌలిక సదుపాయాలు, ప్రయోగశాలలు, విద్యా సంవత్సర అల్మనాక్‌ను పరిచయం చేయనున్నారు. ఆగస్టు 11 నుంచి 14 వరకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్‌తో బి.టెక్ తొలి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొననున్నారు.

## పీజీ ఎంట్రన్స్ లో రెండవ ర్యాంక్ సాధించిన అంజన్న

**లక్షెట్టిపేట, ఆగస్టు 7(తెలంగాణ వాణి).**



ఇటీవల కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ లో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి కూన అంజన్న జూవాలజీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినట్లు అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ కు చెందిన కూన అంజన్నకు జూవాలజీ సబ్జక్ట్ అంటే ఎంతో ఇష్టమని, జీవుల పుట్టుక, నిర్మాణం, పర్యావరణ విద్యపై ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండటమే కాకుండా ఏమైనా సబ్జక్ట్ డౌట్స్ ఉంటే అడిగేవాడని డాక్టర్ చంద్ర శేఖర్ గుర్తు చేశారు. పట్టుదల, అంకిత భావంతో చదువుకుంటే యూనివర్సిటీ ర్యాంక్ లు సాధిస్తారని పేర్కొన్నారు. తనకు రాష్ట్ర స్థాయిలో ఈ ర్యాంక్ రావడానికి కారణమైన అధ్యాపకులకు అంజన్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భేటీ



**నిర్మల్ - ముధోల్: ఆగస్టు 07 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ న్యూఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిశారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి,ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించారు.సమస్యల పరిష్కారానికి కేంద్రం నుంచి అవసర మైన సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వర్గాలు తెలిపాయి.

## తండ్రి మందలింపుతో యువకుడి ఆత్మహత్య

### చికిత్స పొందుతూ యువకుడు మృతి

**టేకులపల్లి:తెలంగాణవాణి.ఆగస్టు6**



టేకులపల్లి మండలం కొప్పురాయి పంచాయతీకి చెందిన గొగ్గిల హనుమంతు (24),రాములు కుమారుడు,తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.డిగ్రీలో ఫెయిల్ కావడంతో ఇంటి వద్దే ఖాళీగా ఉంటున్న హనుమంతును ఏదైనా పని చేసుకోవాలని తండ్రి మందలించినట్లు సమాచారం.దీంతో మనస్తాపం చెందిన హనుమంతు ఈ నెల 3న గుర్తుతెలియని గడ్డి మందు తాగాడు.కుటుంబ సభ్యులు అతడిని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఆ భ్రమ నుంచి బయటపడాలి!

యాక్షన్‌తో పాటు తనదైన శైలిలో చక్కటి కామెడీని పండిస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు హీరో వరుణ్‌తేజ్. ఆయన నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో హారర్, సూపర్‌నేచురల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ సంస్థలు నిర్మించాయి. నాన్‌స్టాప్ ఎంటర్‌టైనర్ ఇదని, రెండున్నర గంటల పాటు ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తుతుందని వరుణ్‌తేజ్ చెప్పారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన విలేకరులతో ముచ్చటించారు. దర్శకుడు గాంధీ ఈ కథ చెప్పినప్పుడు నవ్వుతూనే ఉండిపోయా. కోవిడ్ తర్వాత ఎక్కువగా సీరియస్, యాక్షన్ సినిమాలొచ్చాయి. ఎప్పటి నుంచో హాస్య ప్రధానంగా ఓ సినిమా చేయాలనుకుంటున్నా. ప్రేక్షకుల్ని రెండున్నర గంటల పాటు నవ్వించాలనే ఉద్దేశ్యంతో ఈ సినిమా చేశాను.

పొడవుగా, భారీ కటౌట్‌తో కనిపించే హీరోలకు కామెడీ సినిమాలు అంతగా సెట్‌కావనే అభిప్రాయం ఉంది. ఆ భ్రమ నుంచి బయటకు రావాలి. నిజానికి నటుడు అన్ని రకాల పాత్రలు చేయాలి. పాత్రను సరిగ్గా డిజైన్ చేస్తే అద్భుతంగా కామెడీ పండుతుంది. 'కొరియన్ కనకరాజు'లో యాక్షన్‌తో పాటు కామెడీ కూడా బాగా కుదిరింది.

ఈ సినిమా ప్రమోషన్స్‌ని చాలా కొత్తగా నిర్వహించాం. కంటెంట్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ప్రచార కార్యక్రమాలకు రూపకల్పన చేశాం. ట్రైలర్‌లోనే కథ మొత్తం చెప్పి ప్రేక్షకుల్ని సినిమా కోసం ముందస్తుగా ప్రిపేర్ చేశాం. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలకు కూడా సరిపడా సమయం దొరకడంతో సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. దాంతో విజయంపై ధీమా పెరిగింది.

ఈ సినిమా కోసం కొరియన్ భాష నేర్చుకున్నా. నాకు కొత్త పాత్రలు చేయడం, కొత్త వ్యక్తిలా జీవించడం చాలా ఇష్టం. ప్రతి పాత్రలో నేను కనిపించకుండా..నా క్యారెక్టర్ మాత్రమే కనిపించేలా కష్టపడతాను. ఈ సినిమాలో నా పాత్ర రెండు భిన్న పార్శ్వాల్లో సాగుతుంది. నటుడిగా ఛాలెంజింగ్ రోల్ చేసినందుకు సంతృప్తిగా ఉన్నా. ఇందులో నా హెయిర్‌స్టైల్ మొదలుకొని బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ...ఇలా ప్రతీ విషయం కొత్తగా అనిపిస్తుంది.

ఈ సినిమా ప్రీమియర్‌షోస్ బుకింగ్స్ అన్నీ ఫుల్ అయిపోయాయి. ఓవర్‌సీస్‌లో కూడా సూపర్‌రెస్పాన్స్ వస్తున్నది. ప్రచార చిత్రాల ద్వారా సినిమా కంటెంట్ ప్రేక్షకులకు బాగా రీచ్ అయింది. సినిమా కూడా అందరి అంచనాలకు తగినట్లుగా ఉంటుంది. నా తదుపరి సినిమా 'బరి' తాలూకు ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నది. పూర్తి స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో నడిచే కథ ఇది. నేను చిన్నప్పటి నుంచి వాలీబాల్ ఆడేవాడిని. అది ఈ సినిమాకు బాగా హెల్ప్ అవుతున్నది. ఇందులో మా నాన్న కూడా కీలక పాత్రను పోషిస్తున్నారు. ఆయనతో కలిసి నటించాలనే కోరిక 'బరి' సినిమాతో నెరవేరబోతున్నది.



# 100 కోట్ల వ్యూస్‌తో చరిత్ర సృష్టించిన 'రామాయణ' ట్రైలర్

నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రామాయణ: పార్ట్-1' ట్రైలర్ అన్ని భాషలు, డిజిటల్ వేదికలు కలిపి 100 కోట్ల (1 బిలియన్) వ్యూస్ సాధించి భారతీయ సినీ చరిత్రలో అరుదైన రికార్డు నెలకొల్పింది. ఇప్పటివరకు ఏ భారతీయ సినిమా ట్రైలర్ ఈ ఘనత సాధించలేదు. హిందీ ట్రైలర్ ఒక్కటే 'వరల్డ్ ఆఫ్ రామాయణ' ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 588 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఎక్స్ తదితర వేదికల్లో కూడా భారీ స్పందన లభించింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, యశ్ రావణుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్ర ట్రైలర్ అద్భుతమైన విజువల్స్, విజువల్ ఎఫెక్ట్స్, హాన్స్ జిమ్మర్--ఏ.ఆర్. రెహమాన్ సంగీతంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా దీపావళి కానుకగా నవంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రబృందం ఇంగ్లీష్ ట్రైలర్‌ను కూడా విడుదల చేసింది. అంతర్జాతీయ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని ఏఐ ఆధారిత సరికొత్త లిప్-సింక్ టెక్నాలజీని ఉపయోగించి ఈ వెర్షన్‌ను రూపొందించారు. అంతేకాకుండా, ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా సోనీ పిక్చర్స్ విడుదల చేయనుండటం విశేషం.

# ఫ్యామిలీ యాక్షన్ డ్రామా

విక్రమ్ సహిదేవ్, సంధ్యావశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం'అనకాపల్లి' త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మించారు. బుధవారం ఆంధ్రపదేశ్‌లోని అనకాపల్లిలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నటుడు సోనూసూద్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందించారు. తన సొంత ఊరు అనకాపల్లిలో ఈ వేడుక జరగడం ఆనందంగా ఉందని, ఫ్యామిలీ..యాక్షన్ అంశాల కలబోతగా ఈ సినిమా ఆకట్టుకుంటుందని నిర్మాత త్రినాథరావు నక్కిన తెలిపారు. అనకాపల్లిలోని రియల్ లొకేషన్లలో షూటింగ్ చేశామని నిర్మాత కాండ్రేగుల నాయుడు చెప్పారు. ఈ వేడుకలో చిత్రబృందమంతా పాల్గొన్నారు.






# కాకులు తల్వార్లు పడితే..

నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న సికింద్రాబాద్ నేపథ్య పీరియాడిక్ చిత్రం 'ది ప్యారడైజ్'. నిర్మాణ దశ నుంచే ఈ సినిమా భారీ హైప్‌ని క్రియేట్ చేస్తున్నది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 24న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో జడల్ అనే పవర్‌ఫుల్ పాత్రలో నాని కనిపించబోతున్నారు. 'ఈ జాగా ఎవరిది? ఈ దేశమెవరిది? అంటూ నాని బిగ్గరగా నినాదాలు చేస్తూ తన వారిలో చైతన్యాన్ని రగిల్చే సన్నివేశాలతో టీజర్ ఆసక్తికరంగా మొదలైంది. ప్యారడైజ్ తాలూకు ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ తన జాతి జనుల కోసం ఆధిపత్య శక్తులతో పోరాడే యువకుడిగా నాని పాత్రను శక్తివంతంగా చూపించారు. 'అణచబడ్డ మన జాతి మర్లబడాలే..ఛీ అని ఛీదరించుకున్న నలుపురంగే మన జెండా. కాకి దానిమీద గుర్తు. కాకులు తల్వార్లు పడితే ఏమవుతుందో చూపిద్దాం' అంటూ నాని చెప్పిన సంభాషణలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# 20 నిమిషాల ఎపిసోడ్ కోసం 60 రోజుల షూటింగ్..

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా పాన్ వరల్డ్ స్థాయిలో అత్యంత భారీ బడ్జెట్‌తో 'వారణాసి' అనే చిత్రం రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో రుద్ర, శ్రీరాముడిగా రెండు పాత్రల్లో కనిపించనున్నారు మహేశ్‌బాబు. దాదాపు 20 నిమిషాల పాటు సాగే రామాయణం ఎపిసోడ్‌లో రాముడిగా మహేశ్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంటుందని సమాచారం. తెరపై కనిపించే ఈ 20 నిమిషాల ఎపిసోడ్ చిత్రీకరణకు దాదాపు 60 రోజులు పట్టిందట. ఇక ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం వరకు ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరగ్గా, మహేశ్ పాల్గొన్నారట. ఆ తర్వాత చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ వెళ్లారు. మరి... బర్త్ డే సందర్భంగా 'వారణాసి' చిత్రం నుంచి మహేశ్‌బాబు ప్రత్యేక పోస్టర్‌ని కానీ వేరే ఏదైనా అప్‌డేట్ కానీ ఇస్తారేమో చూడాలి. ఎస్ఎస్ కార్తికేయ, కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది. దాదాపు 120 దేశాల్లో 'వారణాసి'ని రిలీజ్ చేయనున్నారు.

### విదేశాల్లో బర్త్‌డే సెలెబ్రేషన్స్

నటుడిగా ఎంత బిజీగా ఉన్నా ఫ్యామిలీకి తగినంత సమయాన్ని కేటాయిస్తుంటారు మహేశ్‌బాబు. షూటింగ్స్‌కి గ్యాప్ దొరికినప్పుడు ఫ్యామిలీతో వెకేషన్ ప్లాన్ చేసుకుంటారు. ప్రస్తుతం తన కుటుంబంతో సహా మహేశ్ విదేశాల్లో ఉన్నారు. ఈ నెల 9న ఈ హీరో పుట్టినరోజు. సో... బర్త్ డే వేడుకను అక్కడే జరుపుకుంటారు. ఆ తర్వాత హైదరాబాద్ చేరుకుని 'వారణాసి' సినిమా షూట్‌లో పాల్గొంటారు.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com